మెరుగైన వైద్య సేవలందించాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- రాయికల్ ప్రభుత్వ దవాఖాన, మోడల్ స్కూల్ తనిఖీ

దవాఖానలో చికిత్స పొందుతున్న బాలుడితో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

రాయికల్, ఆగస్టు 31: ప్రభుత్వ దవాఖానల్లో వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. రాయికల్ ప్రభుత్వ దవాఖానతో పాటు ఇటిక్యాల గ్రామంలోని మోడల్ స్కూల్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. దవాఖానలోని ఓపీ రిజిష్టర్‌ను పరిశీలించారు. దవాఖానలో రోగులకు సదుపాయాలు కల్పించాలని సూచించారు. డెంగ్యూతో అడ్మిట్ అయిన పేషేంట్లతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారం మందులు నిల్వ ఉన్నాయా లేదా అని పరిశీలించారు. జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలందించాలని సూచించారు. అనంతరం మోడల్ స్కూల్‌ను సందర్శించారు. మోడల్ స్కూల్‌కు వెళ్లే దారిలో రెండు రోడ్లు తెగిపోయినందున ముందుగా ఒక రోడ్డు నిర్మాణం కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈజీఎస్ కింద నిధులు మంజూరు చేసి త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం నివేదికలు తయారు చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, టాయ్‌లెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆర్ఎంవో రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

మేడిపల్లి, ఆగస్టు 31: ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరని, విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని ఎంఈవో గంగుల నరేశం పేర్కొన్నారు. మేడిపల్లి మండలం దమ్మన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గట్ల అశోక్ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గట్ల అశోక్-కవిత దంపతులను మేడిపల్లి, కథలాపూర్ మండలాల ఎంఈవోలు గంగుల నరేశం, ఆనందరావు, పీఆర్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, ఆనంద రావు, ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పీజీ హెచ్ఎంలు నరసింహామూర్తి, కిషన్, అందె రాజేంద్రప్రసాద్, లక్ష్మీనర్సయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గంగాధర్, రిటైర్డ్ హెచ్ఎం భూపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మొనుగూరి సునీత, మాజీ ఎంపీటీసీ ఏనుగు రమేశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మార్గం గంగారాజం, ఉపాధ్యాయులు శివరామకృష్ణశాస్త్రి, రాజు, మురళీకృష్ణ, భాస్కర్, రమేశ్, సత్యంరెడ్డి, సాయి, గౌతం, శంకర్, సత్యనారాయణ, శ్రీనివాస్, నాయకులు ఏనుగు మోహన్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

భక్తుల విరాళాలు

ధర్మపురి, ఆగస్టు 31: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి వారి ఊరేగింపు సేవ పీటకు వెండి తొడుగు కోసం భక్తులు వెండిని విరాళంగా సమర్పించినట్లు ఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పోచంపల్లికి చెందిన కొండాల మనోజ్-హరిత దంపతులు 3 కిలోల వెండి, ఆర్మూర్‌కు చెందిన సంజయ్ సింగ్ బల్లు-స్వాతిసింగ్ 100 తులాలు, ధర్మపురికి చెందిన జన్మంచి నర్సయ్య-అనురాధ కిలో, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రవి కుల స్వామి-నీరజ 2 కిలోలు, ఆదిలాబాద్‌కు చెందిన తిరునగిరి సుశీల, మనోహర స్వామి, సుధీర్‌కుమార్ స్వామి కిలో, హైదరాబాద్‌కు చెందిన ఓరుగంటి ప్రభాకర్‌గుప్త-విజయప్రభ కిలో, ధర్మపురికి చెందిన డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి-వెన్నెల దంపతులు కిలో, ధర్మపురికి చెందిన స్తంభంకాడి రమేశ్-గంగ కిలో, హైదరాబాద్‌కు చెందిన తిరుక్కోవెల మధన్‌మోహన్-శ్రీలత కిలో, జగిత్యాలకు చెందిన సముద్రాల బాలాజీ విజయ్, గోపాలాచారి, గోదాదేవి కిలో, జగిత్యాలకు చెందిన నకిరికొమ్ముల శంకర్‌లింగం-పద్మ కిలో వెండి, హైదరాబాద్‌కు చెందిన దామెర రాంసుధాకర్‌రావు-సంగమిత్ర 2కిలోలు, ముంబైకి చెందిన రవీందర్ అంబుల్కర్-ప్రణిత దంపతులు కిలో చొప్పున వెండి అందజేసినట్లు పేర్కొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

మల్యాల, ఆగస్టు 31: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి ఖమ్మం జిల్లాకు చెందిన వల్లభనేని నిఖిల్, వల్లభనేని సురేశ్ శనివారం రూ. 4 లక్షల విరాళం ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్యకు అందజేశారు. భక్తులకు స్వాగతం పలికి, అంతరాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామివారి ప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ అశోక్, అన్నదాన ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కంప్యూటర్లు వితరణ

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 31: మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లి జడ్పీహెచ్ఎస్‌కు మూడు, రాజేశ్వర్‌రావుపేట జడ్పీహెచ్ఎస్‌కు రెండు, ఆత్మకూర్ జడ్పీహెచ్ఎస్‌కు రెండు చొప్పున కంప్యూటర్లను శనివారం సీఎస్ఆర్ ప్రతినిధి, ఏరోనాటికల్ ఇంజినీర్ జరుపుల మహేశ్ అందజేశారు. ఆత్మనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 60 స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నోముల గంగాధర్, మెట్లచిట్టాపూర్ సహకార సంఘం అధ్యక్షుడు నవీన్, నాయకుడు ఆరెల్ల రాజుగౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు

కోరుట్ల, ఆగస్టు 31: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల్లోని నివాస ప్రాంతాల్లోకి వరద నీరు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ మిషన్లు , పారిశుధ్య పనుల కోసం బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలన్నారు. అంతకుముందు అధికారులు పలు అభివృద్ధి పనుల ఆమోదం కోసం 37 ఎజెండా అంశాలు సభలో ప్రవేశపెట్టగా, పలు అంశాలపై చర్చించిన కౌన్సిల్ సభ్యులు 36 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కమిషనర్ తిరుపతి, డీఈఈ నాగేశ్వరరావు, మేనేజర్ శ్రీనివాస్, టీపీవో ప్రవీణ్‌కుమార్, జేఏవో శివకుమార్, టీపీఎస్ రమ్య, ఏఈలు లక్ష్మి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

హోటళ్లలో తనిఖీలు

మల్యాల, ఆగస్టు 31: కొండగట్టు దిగువన జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పలు హోటళ్లలో జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఫుడ్‌సేఫ్టీ అధికారి అనూష తెలిపిన వివరాల ప్రకారం.. కొండగట్టు దిగువన గల మారుతీ టిఫిన్ సెంటర్‌లో తనిఖీలు చేయగా టిఫిన్ తయారు చేసేందుకు గానూ గడువు ముగిసిన నూనె ప్యాకెట్లను వాడడంతో పాటూ హోటల్‌లో కాలం చెల్లిన శీతల పానీయాలు, సోడా సీసాలను గుర్తించగా వాటిని ఆరుబయట పారపోయించామన్నారు. హనుమాన్ బిర్యానీ సెంటర్ కమ్ భోజనశాలలో తనిఖీలు చేపట్టగా పచ్చడి బూజు పట్టడంతో పాటు నిత్యావసర సరుకులు సైతం నాణ్యతగా లేకపోవడంతో చెత్తబుట్టలో పారబోయించామన్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని శివసాయి టిఫిన్ సెంటర్‌లో తనిఖీలు చేయగా ఇడ్లీ రవ్వలో పురుగులు కనిపించడంతో పాటు కాలం చెల్లిన పండ్ల రసాలను గుర్తించి ఆరుబయట పారబోయించామన్నారు, లైసెన్స్ లేకుండా హోటల్ నిర్వహించడంతో పాటు నాసిరకం నూనెలతో ఆహార పదార్థాలను తయారు చేసినట్లు గుర్తించామని, మొదటి హెచ్చరిక కింద వారం రోజులు గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఈ లోగా లైసెన్స్‌తో పాటు హోటల్‌లోని పరిసరాలను మెరుగుపరచకపోతే కేసు నమోదు చేస్తామని నిర్వాహకులను హెచ్చరించామన్నారు. ఈ తనిఖీల్లో ఫుడ్ సెఫ్టీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బూజు పట్టిన వస్తువులను సీజ్ చేస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు

కొండగట్టు, ధర్మపురిలో భక్తుల రద్దీ

మల్యాల, ఆగస్టు 31: కొండగట్టు అంజన్న ఆలయంలో శనివారం శనిత్రయోదశిని పురస్కరించుకుని భక్తుల రద్దీ నెలకొంది. వేకువజాము నుంచే భక్తులు ఆలయ నూతన పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. ఆలయ ఈవో రామకృష్ణారావు, ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్, చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, అశోక్, ఏఎస్ఐ రమణారెడ్డి, ఆలయ స్థానాచార్యులు కఫీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు పాల్గొన్నారు.

ధర్మపురి, ఆగస్టు 31: ధర్మపురి క్షేత్రంలో శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా భక్తుల సందడి నెలకొన్నది. భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యార్థికి సత్కారం

మల్లాపూర్, ఆగస్టు 31: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత విద్యా సంవత్సరంలో సీఈసీలో 798 మార్కులు సాధించి ఢిల్లీలోని సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన వెంకట్రావుపేటకు చెందిన బొమ్మన శాంతికుమార్‌ను శనివారం ప్రిన్సిపాల్ సత్యనారాయణ సన్మానించారు. ఇక్కడ అధ్యాపకులు రాజేశ్, సంతోష్, శ్రీనివాస్, రాజేందర్, నరేశ్, రజిత, రజినీ పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

కోరుట్ల, ఆగస్టు 31: పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల (కోటి నవదుర్గా మహిళా సంఘం) ఆధ్వర్యంలో ముంబైకి చెందిన మోటివేషనల్ స్పీకర్ నిర్మల జోగు శనివారం అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీభవాని, క్లబ్ ఉపాధ్యక్షురాలు కుందారపు ప్రేమలత ఉన్నారు.

పరామర్శ

కథలాపూర్, ఆగస్టు 31: మండలంలోని చింతకుంటకు చెందిన కుంట పద్మ, సిరికొండకు చెందిన గుండేటి సుదర్శన్, పోతారంలో బండ రంజిత్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను శనివారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు వర్ధనేని నాగేశ్వర్‌రావు, జలేందర్, నర్సయ్య తదితరులున్నారు.

తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

జగిత్యాల, ఆగస్టు 31: వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ మధుసూదన్ హెచ్చరించారు. పట్టణంలోని ఆర్డీవో చాంబర్‌లో శనివారం ఆయన వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద వచ్చిన కేసులపై విచారణ చేపట్టారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ఆర్డీవో కార్యాలయ ఏవో తఫాజుల్ హుస్సేన్, ట్రిబ్యునల్ సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్ఆర్‌వో కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

జగిత్యాల, ఆగస్టు 31: పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మంద రాకేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేశ్, రామడుగు రాజ్‌కుమార్, పొన్నం వేణు, ఎండీ హమీద్, ముకేశ్ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

జగిత్యాల టౌన్, ఆగస్టు 31: జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను వార్డు ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బోగ శ్రావణి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కల్యాణం అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

వైద్య శిబిరాలు

జగిత్యాల రూరల్, ఆగస్టు 31: పొలాస గ్రామంలోని బీసీ హాస్టల్లో శనివారం జగిత్యాలలోని స్టార్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వంద మంది పిల్లలకు వైద్య నిపుణులు వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాజంగి భారతి-నందయ్య, మాజీ ఉప సర్పంచ్ షాహిద్, వార్డెన్ మహేందర్, ఏఎన్ఎం స్వరూప, గోదావరి, దవాఖాన సిబ్బంది శ్రీనివాస్, విజయ్, రవీందర్ రావు, నారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, ఆగస్టు 31: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు వాణిరెడ్డి సూచించారు. పట్టణంలోని రెండో వార్డులో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు కృష్ణవేణి, సూపర్‌వైజర్ జగన్నాథం, ఏఎన్ఎంలు శారద, వనిత, ఆశ కార్యకర్తలు నాగమణి, రూప, రాధ పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం నాయకుల నిరసన

జగిత్యాల రూరల్, ఆగస్టు 31: అంతర్గాం గ్రామంలో అంబేద్కర్ సంఘం బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో పాటు సంఘ భూమిని ఆక్రమించేందుకు యత్నించారని శనివారం సంఘం నాయకులు నిరసన తెలిపారు. బోర్డు ధ్వంసం చేసి, భూఆక్రమణకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూపెల్లి శ్రీనివాస్, కోల రాజేందర్, రాచమల్ల రమేశ్, భూపెల్లి రెడ్డి, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

శిశు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన

జగిత్యాల రూరల్, ఆగస్టు 31: జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్ర బృందం ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్ మైనార్టీ పాఠశాల (బాయ్స్)లో విద్యార్థులకు శనివారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి రాజేందర్, మహిళా సాధికారత కేంద్ర బృందం సభ్యులు గౌతమి, స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

సారంగాపూర్, ఆగస్టు 31: బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శనివారం నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను అర్చకుడు మధుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

సారంగాపూర్, ఆగస్టు 31: మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో అర్పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చగా శనివారం మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మాజీ సర్పంచ్ కొండ శ్రీలత-ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అచ్యుత్ రెడ్డి, ఉపాధ్యాయులు షాబొద్దీన్, రవి, శేఖర్, జహీరొద్దీన్, రాజనర్సయ్య, మమత, మహేందర్, వేణుగోపాల్, శ్యామ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ పెద్ది సుమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్ కార్యాలయాన్ని సందర్శించిన విద్యార్థులు

రాయికల్, ఆగస్టు 31: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థులు శనివారం తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ ఖయ్యూం విద్యార్థులకు ధరణి పోర్టల్, భూములు రిజిస్ట్రేషన్ చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. నాయబ్ తహసీల్దార్ గణేశ్, ఆర్ఐలు పద్మయ్య, దేవదాస్, సర్వేయర్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సంధ్య, ప్రిన్సిపాల్ బాలె శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

రాయికల్/కథలాపూర్ , ఆగస్టు 31: రాయికల్ మండలం ధర్మాజీపేట, కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ధర్మాజీపేటలో ఆర్ఐ పద్మయ్య, వివిధ సంఘాల నాయకులు, పోతారంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో ఆనంద రావు, ఆర్ఐ నాగేశ్, పులి హరిప్రసాద్, ధర్మపురి జలందర్ పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

రాయికల్, ఆగస్టు 31: రాయికల్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం చైర్మన్ మోర హన్మాండ్లు అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. పట్టణంలో వర్షాలతో ఎదురవుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు, డ్రై డే, తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. సమావేశంలో (16) అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు ఆప్రాన్లు, చేతి గ్లౌసులు, మాస్కులు పంపిణీ చేశారు. సమావేశంలో కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, మేనేజర్ వెంకటి, ఏఈ సీవీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు అభినందన

వెల్గటూర్, ఆగస్టు 31: వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులైన గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి కరీంనగర్‌లో శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డితో పాటు పాలకవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, నాయకుడు మద్దుల గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నమనేని రాజేశ్వర్‌రావు జయంతి

కథలాపూర్, ఆగస్టు 31: భూషణరావుపేటలో స్వాతంత్ర్య సమరయోధుడు చెన్నమనేని రాజేశ్వర్‌రావు జయంతి వేడుకలను శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ భూమయ్య, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నాయకులు మహేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, శేఖర్‌రెడ్డి, శంకర్, శ్రీనివాస్, అరుణ్, మాధవరెడ్డి, తిరుపతిరెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

కథలాపూర్, ఆగస్టు 31: కథలాపూర్ జడ్పీ హైస్కూల్ ఆవరణలో మండలస్థాయి క్రీడా పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఎంఈవో ఆనందరావు, ఎస్ఐ నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు వెంకటేశం, శశిధర్, దరందీప్, పీడీలు, పీఈటీలు రాజేశ్, రవీందర్, నవీన్ పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 31: గణేశఖ నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలపై నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. పోలీసు శాఖ ఏకీకృత సేవల కోసం ప్రవేశపెట్టిన ఫంక్షనల్ వర్టికల్స్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. డీఎస్పీ రఘుచందర్, డీసీఆర్‌బీ, ఎస్‌బీ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరీఫ్ అలీఖాన్, రఫీక్ ఖాన్, సీఐలు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, రామ్‌నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 31: గణేశ్ ఉత్సవాల్లో భద్రత, బందోబస్తు, మండపాల సమాచారం, నిర్వహణ కోసమే గణేశ్ మండపాల ఆన్‌లైన్ ప్రక్రియ అని ఎస్పీ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు విగ్రహాలను ఏర్పాటు చేసే ముందు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు. వెబ్‌సైట్ https://policeportal. tspolice.gov. in/index.htmలో వివరాలు పొందుపరిచి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందించాలన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

జగిత్యాల టౌన్, ఆగస్టు 31: విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో శ్రీవైష్ణవి ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రెషర్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ, ఒకేషనల్ కోర్సులతో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మహేశ్, వైస్ ప్రిన్సిపాల్ హరీశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

సారంగాపూర్, ఆగస్టు 31: ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామానికి చెందిన చిగిరి శంకరయ్య (57) సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. శంకరయ్య కుమారుడు చిగిరి ప్రసాద్ ఫిర్యాదు మేరుకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏఈవోలను సంప్రదించాలి

కథలాపూర్, ఆగస్టు 31: పంట రుణ మాఫీపై రైతులకు సందేహాలుంటే ఆయా గ్రామాల్లో ఏఈవోలను సంప్రదించాలని జిల్లా వ్యవసాయాధికారి వాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రుణ మాఫీ సమస్యలపై స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఏఈవోలు శేఖర్, సంధ్య, సుష్మా, హరీశ్, మౌనిక పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, ఆగస్టు 31: పంట రుణమాఫీ కాని రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా వ్యవసాయాధికారి వాణి తెలిపారు. రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ నిర్ధారణ ప్రక్రియ చేపట్టగా, ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగమణి, ఏఈవోలు నరేశ్, షమీన, రాఘవేంద్ర పాల్గొన్నారు.

అధ్యాపక వృత్తి అంతులేని అనుభవాల నిధి

జగిత్యాల రూరల్, ఆగస్టు 31: అధ్యాపక వృత్త